విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

శుక్రవారం 28 నవంబరు, 2025 4 పేజీలు

మెరుగైన వైద్య సేవలు అందించాలి

- జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ సుజాత

విశాలాంధ్ర - దగదర్తి : ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ సుజాత వైద్య సిబ్బందిని ఆదేశించారు. గురువారం ఆమె దగదర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. రోజుకి ఎంత మంది రోగులు వస్తున్నారని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత, ఆమె ల్యాబ్‌ను సందర్శించి, ల్యాబ్ టెక్నీషియన్ ఏఏ పరీక్షలు చేస్తున్నారని అడిగారు. అనంతరం ఆమె వైద్యులతో సమావేశమై సీజనల్ వ్యాధుల గురించి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. లెప్రసీ సర్వే ఎలా జరుగుతుందని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అఖిల, డాక్టర్ అలేఖ్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎన్ కొండారెడ్డి , హెల్త్ సూపర్వైజర్ ఆర్ విజయమ్మ , వైద్య సిబ్బంది రవీంద్ర, కల్పన తదితరులు పాల్గొన్నారు

ఎస్సీలంటే అంత చులకనా ?

20 ఇండ్లకు ఒక విద్యుత్ స్తంభం

విశాలాంధ్ర- కొండాపురం: మండలంలోని ఎర్రబెల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో 20 కుటుంబరాలు 50 మంది జనాభా నివాసం ఉంటున్నాయి అయితే20 ఇండ్లకు ఒక విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేశారు కూలిపోయేందుకు సిద్ధంగా ఉంది ఈ విషయంపై స్థానిక సర్పంచ్, ఏ ఈ ,లైన్ మాన్ ,ఎన్నిసార్లు చెప్పినా ఫలితం లేదని వారు వాపోతున్నారు ఇదిలా ఉంటే రాత్రి వేళలో ఆ కాలనీకి వెళ్లాలంటే భయాందోళనాకు గురవుతున్నారు ఎక్కడ ఏ విష సర్పాలు, తేలు ,కుక్కలను వచ్చి కరుస్తాయానని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని మా కాలనీకి మరిన్ని స్తంభాలు ఏర్పాటు చేసి వీధిలైట్లు చేయించాలని కోరారు ఈ విషయంపై సర్పంచ్ నీ వివరణ కోరగా తన దృష్టికి వచ్చిందని తాను అక్కడికి వెళ్లి చూసి సమస్యను సంబంధిత అధికారులకు లైన్ మాన్ ,ఏఈలకు వినతి పత్రం అందించిన వారు స్పందించలేదని తెలిపారు

తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం:సోమిరెడ్డి

విశాలాంధ్ర-పొదలకూరు:పొదలకూరు మండలంలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. పొదలకూరులో 92 లక్షలతో పొదలకూరు పీఏసీఎస్ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూపీఏసీఎస్ భవనం ముందుభాగంలో వాణిజ్య సముదాయం నిర్మిస్తే అదనపు ఆదాయ వనరుగా మారుతుందన్నారు.వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు పెట్టే వారికి కేవలం పావలా వడ్డీతో 2 కోట్ల వరకు రుణ సౌకర్యం అందుబాటులో ఉందన్నారు. రైతులతో పాటు యువత ఆ పరిశ్రమల ఏర్పాటు దిశగా ఆలోచించాల్సిన అవసరం ఉందని తెలిపారు. పొదలకూరుతో పాటు మర్రిపల్లికి తాగునీటి సరఫరాలో సమస్య తలెత్తిందిఆ సమస్యకు పరిష్కారంగా2.40 కోట్లతో కండలేరు నుంచి నేరుగా నిర్మించిన పైపులైనును ప్రారంభించామన్నారు. ఇకపై ఎలాంటి సమస్యలు లేకుండా తాగునీటి సరఫరా జరుగుతుందన్నారు.సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని పరిష్కరించడంలో ముందున్నామని తెలిపారు.కేంద్ర ప్థభుత్వ నిధులు 80 శాతం, రాష్ట్ర ప్రభుత్వ నిధులు 20 శాతంతో నిర్మించి విలేజ్ హెల్త్ క్లినిక్ ల నిర్మాణాన్ని వైసీపీ హయాంలో గాలికొదిలేశారని విమర్శించారు.కూటమి ప్రభుత్వం వచ్చాక ఒక్క సర్వేపల్లి నియోజకవర్గంలోనే 35 భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసామన్నారు. అన్ని వసతులతో కూడిన భవనాలను రూ.55 లక్షల చొప్పున నిధులు వెచ్చించి నిర్మిస్తామని నిన్న వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ ప్రకటించారన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులు, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు నిధులతో పాటు సీఎస్ఆర్ ఫండ్ తో వీలైనన్ని పనులు చేయడమే లక్ష్యంగా ఏం చేస్తున్నామ న్నారు.కూటమి ప్రభుత్వం వచ్చాక సర్వేపల్లి నియోజకవర్గంలో ఇప్పటి వరకు 3 వేల మందికి పైగా గిరిజనులకు ఆధార్ కార్డులు ఇప్పించామని తెలిపారు.ఇంకా పలువురు తమకు ఆధార్ కార్డులు లేవని చెబుతున్నారని,ప్రతి ఒక్కరికీ ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు ఇప్పించి ప్రభుత్వ పథకాలు ఇప్పించే బాధ్యత అధికారులు, సచివాలయ ఉద్యోగులదేనన్నారు.వేలాది మంది గిరిజనులకు కనీసం ఆధార్ కార్డులు లేకుండా

టిడిపి నేత పమిడి రవికుమార్ చౌదరి

లైంగిక వేధింపులు

పమిడి నుంచి ప్రాణ రక్షణ కల్పించాలంటూ మహిళ వేడుకోలు

విశాలాంధ్ర-కావలి: టిడిపి రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి తనను మానసికంగా, శారీరకంగా లైంగిక వేధింపులకు గురి చేస్తున్నారని ఆయన నుండి నాకు, నా కుటుంబానికి ప్రాణహాని ఉందని ఆయన నుంచి నాకు రక్షణ కల్పించాలని కావలికి చెందిన గీతాంజలి అనే మహిళ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం పట్టణంలోని స్థానిక జర్నలిస్ట్ క్లబ్ నందు తల్లి కామాక్షి, బిడ్డతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. అనంతరం గీతాంజలి మాట్లాడుతూ నాకు 2016వ సంవత్సరంలో దగదర్తి మండలం మనుబోలుపాడు కు చెందిన చేజర్ల మహేష్ రెడ్డితో వివాహం జరిగిందని వివాహం జరిగిన కొద్ది రోజుల నుండి తన భర్త తనను వేధిస్తున్నాడని వాపోయారు .అలానే తన భర్తకి నాకు మధ్య పమిడి రవికుమార్ చౌదరి గొడవలు పెట్టి సర్దుబాటు చేయకుండా మా ఇంట్లో ఎవరూ లేని సమయంలో నన్ను లైంగిక వేధింపులకు గురి చేస్తున్నారని తెలిపారు. అలానే హైదరాబాదులో ఉన్నప్పుడు కూడా నా భర్తతో కలిసి కాపురం చేస్తుండగా నా భర్త లేని సమయంలో రవికుమార్ చౌదరి ఇంటికి వచ్చి నన్ను అనేక రకాలుగా మాట్లాడుతూ మానసిక వేదనకు గురిచేసారని తెలిపారు. అలానే మనుబోలుపాడు గ్రామం లోని ఆయన గెస్ట్ హౌస్ నందు నన్ను నా భర్త ముందు కొంతమంది చేత నాపై దాడి చేయించారని బ్రతిమిలాడినా కూడా ఆయన వినకుండా దాడికి ఉసుకులిపి దాడి చేయించారన్నారు.అప్పుడు నేను నా భర్త మహేశ్వరరెడ్డి, పమిడి రవికుమార్ చౌదరి మరికొందరిపై గతంలో నేను కావలి టూ టౌన్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేసి ఉన్నానని ఆ కేసు కూడా కోర్టులో జరుగుతుందని తెలిపారు. ఆ కేసు నిమిత్తం వాయిదాకు హాజరయ్యేందుకు కావలి కోర్టుకు విచ్చేసి బయటకు వస్తుండగా నా భర్త మరికొందరు నాపై మా అమ్మ కామాక్షిపై దాడి చేశారని ఈ విషయంపై కూడా పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. అయితే ఈ దాడి చేయడానికి కారణం కూడా పమిడి రవికుమార్ చౌదిరే అని రాజకీయ అండదండలతోనే ఆయన అలా ప్రవర్తిస్తున్నారని తెలిపారు. అయితే నా భర్తను కూడా ఆయన దగ్గరే పెట్టుకుని నా భర్తకు నాకు విభేదాలు సృష్టించి కాపురం చేయకుండా చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని తెలిపారు. అలానే పమిడి రవికుమార్ చౌదరికి సంబంధించిన వ్యక్తులు మమ్మల్ని చంపేందుకు మా ఇంటి చుట్టూ రెక్కి నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాకు ,మా కుటుంబానికి పమిడి రవికుమార్ చౌదరి నుంచి నా భర్త వైపు నుండి ప్రాణహాని ఉందని వారి నుండి మమ్మల్ని రక్షించాలని పోలీసులను కోరారు. ఈ కార్యక్రమంలో బాధితురాలు తల్లి కామాక్షి తదితరులు పాల్గొన్నారు.

సంస్థాగత నిర్మాణంలో రాష్ట్ర దేశ రాజకీయాల్లో

నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ పాత్ర కీలకం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : ఏఐసీసీ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ సంస్థగత నిర్మాణంలో భాగంగా ఈ రోజు ఉదయం నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేవూరు. దేవకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కేంద్ర కార్యాలయం స్థానిక ఇందిరాభవన్లో సంఘటన్ సృజనా అభయాన్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ పరిశీలకుడు, తమిళనాడు వేళాచ్చేరి శాసనసభ సభ్యులు హాసన్ మౌలానా గారు విశిష్ట అతిథిగా ఏపీసీసీ స్పోర్ట్స్ సెల్ చైర్మన్, పరిశీలకుడు జి వి వి ఎస్.కమలాకర్ రావు, ఏపీసీసీ ప్రధాన కార్యదర్శి, సమన్వయకర్త పంటా.శ్రీనివాసులురెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, సమన్వయకర్త ఎం.బుల్లి బాబు ముఖ్య అతిథులుగా పాల్గొని నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలో పార్టీ నేతల నుంచి సలహాలు సూచనలు తీసుకొన్న అనంతరం ప్రణాళికాబద్ధంగా ప్రజల్లోకి ఎలా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలో దిశానిర్దేశం చేశారు.అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ సమావేశానికి రాష్ట్ర పార్టీ నాయకులు, నియోజకవర్గ సమన్వయకర్తలు, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు, మండల, పట్టణ, డివిజన్, వార్డు కమిటీ అధ్యక్షులు, వివిధ మండలాలకు జిల్లా పార్టీ నుంచి పరిశీలికలుగా నియమింపబడిన నాయకులు ,ముఖ్య నాయకులందరూ ఈ సమావేశంలో పాల్గొని విజయవంతం చేశారు.

నేడు రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర - పొదలకూరు: పొదలకూరులో శుక్రవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలో ప్రారంభం కానున్నాయి. ఈ పోటీలను సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్. బాలాజీ రావు

రోడ్డు దాటుతూ వ్యవసాయ కూలీ మృతి

విశాలాంధ్ర-జలదంకి: జలదంకి మండలంలోని తొమ్మిదవ మైలు 11వ మైలు మధ్య కావలి- ఉదయగిరి రోడ్డు దాటుతూ ఉత్తరాఖండ్ కు చెందిన వ్యవసాయ కూలీ రామ్ రాయ్ గురువారం దుర్మరణం చెందారు. వేగంగా వచ్చిన గుర్తు తెలియని కారు ఢీకొని మృతి చెందినట్లుగా భావిస్తున్నారు. ఉత్తరాఖండ్ రాష్ట్రం నుంచి వరి నాటు ల కోసం పొట్ట చేత పట్టుకొని మండలానికి వస్తే మృత్యువు కబలించింది. సమాచారం తెలుసుకున్న ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి, మృతుని బంధువులకు ధైర్యం చెప్పి, తన వంతు సాయంగా 10 వేలు అందజేసి దాతృత్వాన్ని చాటుకోవటమేకాక, వారందరికీ టికెట్లు అందజేసి ఉత్తరాఖండ్ కు పంపించాల్సిందిగా ఆదేశించారు.

పసుపులేటికు కాకాణి ఘన నివాళులు

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు మండలం మడమనూరు గ్రామ వైసిపి నేత పసుపులేటి మృతి దేహానికి కాకాని పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. మడమనూరు గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుపులేటి రవీంద్రబాబు పార్థివదేహానికి మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పూలమాలవేసి, నివాళులర్పించారు. చెర్లోపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చెడిమల రమణారెడ్డి పెద్దకర్మలో పాల్గొని, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట హరి గోపాల్ రెడ్డి, భాస్కర్ గౌడ్, బుజ్జి రెడ్డి, జనార్ధన్, రామచంద్రారెడ్డి, నరేంద్ర, సుల్తాన్ సాహెబ్, నవకోటి, తుపాకి గిరి ఉన్నారు.

పొగాకు నారు యాజమాన్యంపై శిక్షణ కార్యక్రమం

విశాలాంధ్ర-లింగసముద్రం: మొగిలి చర్ల గ్రామంలో ఈ రోజు అనగా గురువారం పొగాకు నారుమడుల యాజమాన్యం పొగాకు రైతులు నాట్లు సమయంలో పాటించవలిసిన యాజమాన్య పద్ధతులు గురించి నిర్వహించిన శిక్షణ కార్ర్యమంలో కందుకూరు రెండవ వేలం కేంద్రం నిర్వహణాధికారి చంద్ర శేఖర్ మాట్లాడుతూ పొగాకు నారు, పంటపై మాగుడు, నారుకుళ్లు తెగుళ్లు ఆశించకుండా కాపర్ ఆక్సీక్లోరైడ్ మందును 20 గ్రాములు, ప్లాంటామైసిన్ మందును ఒక గ్రాము నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. అమిష్టర్ మందును పది మిలీ. పది లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు.సీనియర్ గ్రేడింగ్ ఆఫీసర్ రాజా గోపాల్ మాట్లాడుతూ పొగాకు రైతులు అందరూ అంతర్జాతీయ పొగాకు మార్కెట్‌ను దృష్టిలో పెట్టుకొని అందరూ మంచి యాజమాన్య పద్ధతులు పాటిస్తూ తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ నాణ్యమైన పొగాకు పండించాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటీసీ మేనేజర్ విజయ్ కుమార్, జీపీఐ మేనేజర్ సుబ్బానాయుడు కార్తీక్, క్షేత్ర సాంకేతిక సహాయకులు, మరియు రైతులు పాల్గొన్నారు.

పరిశుభ్రమైన పచ్చని గ్రామం-శిక్షణ కార్యక్రమం

విశాలాంధ్ర-ఆత్మకూరు: ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు స్థానిక సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో ఐదవ లక్ష్యమైన పరిశుభ్రమైన పచ్చని గ్రామం గురించి మండలంలోని సంఘబంధం అధ్యక్షులు ఉపాధ్యక్షులు మరియు ప్రతి గ్రామపంచాయతీ నుంచి ఇద్దరు పొదుపు మహిళలకు వి.వో.ఏ.లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రతి గ్రామంలో పరిశుభ్రత మరియు పచ్చదనం సాధించే దిశగా వ్యక్తిగత పరిశుభ్రత,గృహాలు మరియు గృహాల చుట్టు పరిశుభ్రత,వీధులలో పరిశుభ్రత అలాగే గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి తడి చెత్త,పొడి చెత్త వేరుచేసి,ప్రతి మహిళ పంచాయతీ సిబ్బందికి ఇచ్చేలా సదరు చెత్తలో తడి, పొడి వేరు చేసి సంపద తయారీ కేంద్రాలకు తరలించడం తద్వారా వర్మీ కంపోస్టును తయారు చేయడం వంటి అంశాల గురించి శిక్షణ ఇవ్వడం జరిగింది.ఈ విధంగా శిక్షణ పొందిన పొదుపు మహిళలు గ్రామంలోని ప్రతి ఇంటికి తిరిగి ఈ విషయాల పట్ల ప్రతి కుటుంబంలోని మహిళలకి అవగాహన కల్పించవలసినదిగా ఎంపీడీవో తెలియజేశారు.ఈ శిక్షణ కార్యక్రమంలో వెలుగు ఏపిఎం. హరి మరియు కరటం పాడు పంచాయతీ కార్యదర్శి షేక్ షఫీ పాల్గొన్నారు.

రక్తదాన కార్యక్రమం

విశాలాంధ్ర-కావలి: బిసి ఐక్యత భవన్ రాష్ట్ర నాయకులు పిలుపు. కావలి:బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఉదయం కావలి పట్టణంలోని ఏరియా హాస్పిటల్ నందు రక్తదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో బడుగు బలహీన వర్గాలు పాల్గొని విజయవంతం చేయాలని బిసి ఐక్యత భవన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిన్ని వరప్రసాదరావు,బీసీ ఐక్యత భవన్ రాష్ట్ర అధ్యక్షులు ఉరిటి గోవిందు ప్రధాన కార్యదర్శి నాయుడు పరిశుద్ధరావు గురువారం పిలుపు నిచ్చారు.ఈ సందర్భంగా బీసీ ఐక్యత భవన్ ప్రధాన కార్యదర్శి నాయుడు పరిశుద్ధరావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా కావలి ఏరియా హాస్పిటల్ నందు మెగా రక్త దాన శిబిరం జరుగుతుందని బడుగు బలహీన వర్గాలు విద్యార్థులు ప్రజలు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

మాదక ద్రవ్యాలతో జీవితం నాశనం చేసుకోవద్దు

విశాలాంధ్ర-కావలి:మాదక ద్రవ్యాలతో జీవితం నాశనం చేసుకోవద్దని ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ శ్రీరాం మనోహర్ బాబు కోరారు. జూనియర్ రెడ్ క్రాస్ అడ్వైసర్ బెజవాడ ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో ముసునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగన్నాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న డాక్టర్ మనోహర్ బాబు మాట్లాడుతూ, డ్రగ్స్ వినియోగం సరదాగా ప్రారంభమై జీవితాన్ని నాశనం చేస్తుందని అన్నారు. డ్రగ్స్ వినియోగించేవారు మానసికంగా, శారీరికంగా ఆరోగ్యాన్ని కోల్పోతారని అన్నారు. డ్రగ్స్ వినియోగం వలన శరీరంలోని పలు అవయవాలు దెబ్బతిని, మరణానికి దగ్గరవుతారని పేర్కొన్నారు. కావలి రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ మాట్లాడుతూ, సరదాగా సిగరెట్ తో ప్రారంభం అయ్యి, చివరకు మాదక ద్రవ్యాలకు బానిస కావడంతో జీవితం ముగిసి పోతుందని అన్నారు. ఎవరైనా మాదక ద్రవ్యాలు అలవాటు చేయాలని ప్రయత్నిస్తే ఉపాధ్యాయులకు, పోలీస్ వారికి తెలపాలని అన్నారు. పోలీస్ శాఖ ఈగిల్ (ఎలైట్ యాంటీ నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్ఫోర్స్మెంట్) విభాగం ద్వారా రెడ్ క్రాస్, యన్ సిసి, యన్ యస్ యస్ సహాయంతో అవగాహనా కార్యక్రమాలు నిర్వహిసున్నామని అన్నారు. న్యాయవాది బెజవాడ అభిసాగర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగ నివారణకు ఎన్‌డిపిఎస్ చట్టం (న్ డి పి ఎస్ యాక్ట్) అంటే "నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ యాక్ట్, 1985" ఏర్పాటు చేసారని,ఈ చట్టం భారతదేశంలో మాదకద్రవ్యాల ఉత్పత్తి, తయారీ, సాగు, స్వాధీనం, అమ్మకం, కొనుగోలు, రవాణా, నిల్వ మరియు వినియోగాన్ని నిషేధిస్తుంది. ఇది భారతదేశంలో మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని నియంత్రించడానికి మరియు నిరోధించడానికి రూపొందించబడింది. ఈ చట్ట ప్రకారం మాదక ద్రవ్యాలతో దొరికితే 10 సంవత్సరాల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉందని, కావున విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు జెఆర్ సి కోఆర్డినేటర్ యస్ రమణయ్య, ఉపాధ్యాయులు ప్రసాద్, జూనియర్ రెడ్ క్రాస్ కన్వీనర్ జి హరనాథ్ పాల్గొన్నారు.

డిగ్రీ విద్యార్థులకు ఎంసీ ఫౌండేషన్ చేయూత

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల కు ఎంసీ ఫౌండేషన్ ద్వారా యూని ఫామ్ ను గురువారం పంపిణీ చేశా రు.తానంచర్లలోని చెన్ను గార్డెన్స్ లో ఎంసీ ఫౌండేషన్ నిర్వాహకులు నెల్లూరు జిల్లా సెంట్రల్ బ్యాంక్ చైర్మ న్ మెట్టుకూరు ధనుంజయ రెడ్డి, పెంచలకోన దేవస్థానం మాజీ చైర్మ న్ చెన్ను తిరిపాల్ రెడ్డి రాపూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్య క్షుడు చెన్ను అశోక్ రెడ్డి, విద్యార్థు లకు యూనిఫాంను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హనుమంతయ్య ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ మెట్టుకూరు ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ ఎంసీ ఫౌండేషన్ దివం గత రాపూర్ మండల అధ్యక్షులు తన బావగారైన చెన్ను బాలకృష్ణా రెడ్డి తో కలసి ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హనుమంతయ్య మాట్లాడుతూ విద్యార్థులకు యూనిఫాం పంపిణీ చేయాలని అడిగినంతనే ఒక్కో విద్యార్థికి రెండు జతల యూని ఫామ్ అందజేసిన ఎంసి ఫౌండేషన్ నిర్వాహకులు మెట్టుకూరు ధనంజ య రెడ్డి చెన్ను అశోక్ రెడ్డి, చెన్ను తిరుపాల్ రెడ్డి లకు ఆయన ధన్య వాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంసీ ఫౌండేషన్ నిర్వాహకులు మెట్టుకురు ధనుంజయ రెడ్డికి చెన్ను తిరిపాల్ రెడ్డికి చెన్ను అశోక్ రెడ్డికి కళాశాల ప్రిన్సిపా ల్ హనుమంతయ్య అధ్యాపకులు , విద్యార్థులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాపూర్ సొసైటీ బ్యాంక్ చైర్మన్ దం దోలు వెంకటేశ్వర్ రెడ్డి రాపూరు క్లస్ట ర్ 3 ఇంచార్జ్ నల్లవడ్ల వెంకటరమ ణారెడ్డి, రాపూరు మండల తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మూరంరెడ్డి మధుసూదన్ రెడ్డి, పలు వురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొ న్నారు.

తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం:సోమిరెడ్డి

(మొదటి పేజి తరువాయి) గత ఐదేళ్లూ ఏమి చేసినట్టు..రోజూ తిట్టడం, అడ్డంగా దోచుకోవడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. అడ్డగోలుగా మాట్లాడిన వ్యక్తిని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు.ఒంట్లో కొవ్వు పెరిగి ఒకటికి రెండు సార్లు బేరియాట్రిక్ సర్జరీలు చేయించుకున్నాడుఅయినా కొవ్వు తగ్గకుండా పెరుగుతూనే ఉందన్నారు. త్వరలోనే కొవ్వు తగ్గిస్తామన్నారు. పొదలకూరు పీఏసీఎస్ కు సంపూర్ణ సహకారం:మెట్టుకూరి ధనుంజయరెడ్డి, డీసీసీబీ చైర్మన్ సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి, పొదలకూరు పీఏసీఎస్ చైర్మన్ మస్తాన్ బాబు సహకారంతో త్వరలోనే పొదలకూరులో డీసీసీబీ బ్రాంచ్ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు.పీఏసీఎస్ కార్యాలయం కోసం నిర్మించబోతున్న భవనంలోనే జిల్లా కేంద్ర సహకార బ్యాంకు శా ఖఏర్పాటు చేస్తామన్నారు.వాణిజ్య సముదాయం నిర్మాణానికి కూడా సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. పొదలకూరు పీఏసీఎస్ కు ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి సివిల్ సప్లయిస్ శాఖ40 లక్షలు చెల్లించాల్సి ఉందన్నారు. ఆ నిధులకు అదనంగా డీసీసీబీ నిధులు రూ.50 లక్షలు మంజూరు చేస్తామన్నారు. జిల్లాలో అత్యుత్తమంగా నడుస్తున్న సొసైటీల్లో పొదలకూరు పీఏసీఎస్ ఒకటి..ఇటీవల సీ గ్రేడ్ నుంచి బీ గ్రేడ్ కు ప్రమోట్ అయ్యిందన్నారు. పీఏసీఎస్ ఆధ్వర్యంలో బంగారు రుణాలు ఇచ్చే సౌకర్యం సైతం కల్పిస్తామన్నారు. వ్యవసాయ అనుబంధంగా ఏ పరిశ్రమ పెట్టుకు న్నా తక్కువ వడ్డీతో రుణాలు మంజూరు చేస్తామన్నారు.డీసీసీబీతో పాటు పీఏసీఎస్ అందిస్తున్న అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నేడు రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలు ప్రారంభం

(మొదటి పేజి తరువాయి) పాల్గొననున్నారు. రెండు రోజులపాటు జరిగే ఈ పోటీల్లో రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి 300 మంది క్రీడాకారులతో పాటు, మరో 100 మంది పిఈటిలు, క్రీడా ప్రతినిధులు పాల్గొంటారు. ఈ నేపథ్యంలో ఇక్కడ చురుకుగా జరుగుతున్న ఏర్పాట్లను గురువారం రాష్ట్ర, జిల్లాలకు చెందిన పలువురు క్రీడా ప్రతినిధులు సందర్శించారు.ఈ సందర్భంగా ఫిజికల్ ఎడ్యుకేషన్ రాష్ట్ర పర్యవేక్షకులు షేక్ మహబూబ్ బాషా మాట్లాడుతూ అమెరికా లో ఇది ఫేమస్ క్రీడని, మనదేశంలో 15 ఏళ్ల నుంచి బాగా పాపులర్ అవుతూ వస్తోంద న్నారు. పొదలకూరులోజరిగే పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్ర జట్టుకు ఎంపిక చేస్తామని చెప్పారు.

ఎమ్మెల్యే శ్రీధర్రెడ్డికి ఒక న్యాయం నాకో న్యాయమా కోటంరెడ్డీ

మేయర్ భర్తజయవర్ధన్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పెట్టిన బిక్ష వల్లే నేను, నా భార్య స్రవంతి ఈ స్థాయిలో ఉన్నామని తన అనుచరులు చేత చెప్పిస్తున్నావు శ్రీధర్ రెడ్డి అని మేయర్ స్రవంతి భర్త జయవర్ధన్ ఆరోపించారు. కార్పొరేటర్ స్థాయికి తగని నీకు జగన్ మోహన్ రెడ్డి రాజకీయ బిక్ష పెడితే నువ్వు ఎమ్మెల్యే వైనావు. నీకో న్యాయం నాకో న్యాయమా అని నిలదీశారు. గురువారం జర్నలిస్ట్ భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేను రాజకీయాల్లోకి రావాలని నా తల్లికి ఇష్టం లేకపోయినా పది లక్షలు తెచ్చి ఇచ్చిందన్నారు. ఏకగ్రీవంగా నా భార్య గెలిస్తే నేను నీకు ఇచ్చిన పది లక్షలు ఏమయ్యాయో తెలపాలన్నారు. మేము అవినీతి చేస్తున్నామని ఆరోపణలు కొంతమంది చేత కావాలని చేపిస్తున్నారు అన్నారు.

CHANGE OF NAME AND SURNAME

We, **UNDRALLA SARATH BABU**, **YARAMAPU PADMASRI REDDY** Parents of **UNDRALLA MAYUSH** (Old Name) residing at Purini, Allur, SPSR Nellore Dt-524315, Andhra Pradesh. We have changed my son name as **UNDRALLA MAYUSH REDDY** (New Name) for all purposes.

CHANGE OF NAME AND SURNAME

I, **UNDRALLA PADMASRI** (Old Name) W/o. **UNDRALLA SARATH BABU**, residing at 501, Pavani Supreme Apartment, Madhura Nagar, Nellore, SPSR Nellore District–524003, Andhra Pradesh. I have changed my name as **YARAMAPU PADMASRI REDDY** (New Name) for all purposes.

అనుమానితులను అదుపులోకి తీసుకున్న గ్రామస్తులు

విశాలాంధ్ర - దగదర్తి : మండల లోని తడకలూరు గ్రామంలో బుధవారం అర్ధరాత్రి నలుగురు వ్యక్తులు చోరీ ప్రయత్నం చేశారు. గ్రామస్తుల కథనం మేరకు అర్ధరాత్రి సమయంలో నలుగురు వ్యక్తులు గ్రామంలో జొరబడి దొంగతనానికి ప్రయత్నించారు. అది గమనించిన గ్రామస్తులు వారిని ప్రశ్నించగా పొత్తనలేని సమాధానం చెప్పి పారిపోయేదానికి ప్రయత్నించారు. వచ్చిన నలుగురు వ్యక్తుల్లో ఇద్దరు వ్యక్తులని గ్రామస్తులు పట్టుకున్నారు. ఆ ఇద్దరు వ్యక్తుల్ని దగదర్తి పోలీస్ స్టేషన్ కి తీసుకొచ్చి పోలీసులకు అప్పగించారు. ఎస్సై జంపాని కుమార్ మాట్లాడుతూ ఇద్దరు వ్యక్తుల్ని విచారించామని రేగడిచెలక, నాయుడుపాలెం గ్రామానికి సంబంధించిన వ్యక్తు లుగా చెప్తున్నారని, ఆ మిగిలిన ఇద్దరిని కూడా పట్టుకుంటామని తెలిపారు. రాత్రిపూట దొంగతనాలకు గురికాకుండా పోలీస్ సిబ్బంది గస్తీ పెట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

సచివాలయం సిబ్బంది విధులు పట్ల బాధ్యతగా ఉండాలి. ఎంపీడీఓ

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: సచివాలయం సిబ్బంది విధులు పట్ల బాధ్యతగా ఉండాలని ఎంపీడీఓ వై. శంకర రావు అన్నారు. గురువారం మండలంలోని అంకభూపాలపురం సచివాలయం ను తనిఖీ చేశారు. సిబ్బంది అందరూ నిర్ణీత సమయంలో విధులకు హాజరై నారు. సచివాలయం పరిధిలో సిటిజన్, ఈకే వై సీ మరియు కౌశలం సర్వేలు చాలా పెండింగ్ లో ఉన్నాయని సర్వేలు మొత్తం పూర్తి చేయాలని తెలియజేశారు.సచివాలయం సిబ్బంది తప్పనిసరిగా హాజరు నమోదు చేసుకోవాలని, ఫీల్డ్ వర్క్ కు వెళ్తే మూవ్ మెంట్ రిజిస్టర్ లో నమోదు చేసుకోవాలని ఆదేశించారు.ప్రజల సమస్య లను వీలైనంత వరకు పరిష్కరించాలని, కాకపోతే ఉన్నతాధికారుల ద్రుష్టికి తీసుకొని సూసించారు. సచివాలయం సిబ్బంది విధులలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని సిబ్బంది తెలియజేశారు.

హౌసింగ్ కార్పొరేషన్ ఎండిని కలిసిన బిజెపి నేత

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు :నెల్లూరు జిల్లా పర్యటనల విచ్చేసిన ఎండి అరుణ్ బాబును కలిసి హౌసింగ్ నిర్మాణాలపై జరుగుతున్న అవినీతిపై బిజెపి నేత రమేష్ వినతిపత్రం సమర్పించారు. అనంతరం మిడతల రమేష్ మీడియాతో మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో గృహ నిర్మాణ లలో తలెత్తిన సమస్యలు. అధికారుల వ్యవహరించిన తీరు. అసంపూర్ణ గృహాలతో లబ్ధిదారుల అవస్థలు.కేవలం నెల్లూరు జిల్లాలో మాత్రమే గృహనిర్మాణ కార్యక్రమాన్ని ఆపేయడం వలన బెన్ఫిషర్స్ జరిగిన నష్టాలను పెద్ద మేస్త్రులుగా పేర్కొనబడుతున్న కాంట్రాక్టర్ సమస్యలు పలు అంశాలపై వివరించి వినతి పత్రం అందించ నని నెల్లూరు జిల్లాలో గృహ నిర్మాణాల లో జరుగుతున్న అవినీతిని వెలికి తీసిలబ్ధిదారులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

వృత్తి విద్యలో రాణిస్తే బంగారు భవిష్యత్తు

విశాలాంధ్ర-కందుకూరు: వృత్తి విద్య శిక్షణలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్లో 10వ తరగతి మరియు 9 వ తరగతి చదువుతున్న విద్యార్థులు స్థానిక గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించారు గురువారం స్థానిక పాలిటెక్నిక్ కళాశాలలో సాంకేతిక విద్య పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని వృత్తి విద్య ఉపాధ్యాయుడు ప్రతాప్ రెడ్డి ప్రసాద్ పాలిటెక్నిక్ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ షేక్. రియాజుద్దీన్ మాట్లాడుతూ సాంకేతిక విద్య సమాజానికీ ఉపాధి అవకాశాలు పెంచడం, ఆర్థికాభివృద్ధి సాధించడం, అనేక సమస్యలు పరిష్కారాలు కనుగోనటం వంటి అనేక రకాలుగా ఉపయోగపడుతుంది అని విద్యార్థులకు వివరించారు. విద్యతో పాటు వృత్తి విద్యలో కూడా రాణించాలని విద్యార్థులకు తెలిపారు. నేడు అన్ని రంగాలలో సాంకేతిక విజ్ఞానం ఉండాలి అని అన్నారు. వృత్తి విద్య ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేశారు. ఇందులో ఇంచార్జి హెడ్ మాస్టర్ మాధవ రెడ్డి స్టాఫ్ సెక్రటరీ చిత్తరీ వెంకటేశ్వలు రాంబాబు సుధాకర్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు

వివాహ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ఇంటూరి దంపతులు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండలం కలవళ్ల గ్రామానికి చెందిన స్వర్ణ మాలకొండయ్య కుమారుడు వినోద్ కుమార్, మౌనిక వివాహ కార్యక్రమం జరగగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు దంపతులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నార్నె రోశయ్య మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

సండే మార్కెట్లో సిసి రోడ్డు,

డ్రైనేజీ వ్యవస్థకు శాశ్వత పరిష్కారం: డిప్యూటీ మేయర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: మంత్రి పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు నెల్లూరు నగరంలోని 45వ డివిజన్ సండే మార్కెట్ ప్రాంతంలో జరుగుతున్న సి సి రోడ్డు, డ్రైనేజీ పనులను అధికారులతో కలిసి నగర డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ బుధవారం నాడు పరిశీలించారు. ఈ సందర్భంగా రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని అనేక సంవత్సరాలుగా సుపరిచితంగా ఉన్నటువంటి సమస్యలు ఏవైతే ఉన్నాయో వాటినన్నింటి మీద దృష్టి సారించి మంత్రి నారాయణ చొరవతో యుద్ధ ప్రాతిపదికన పనులను చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే నెల్లూరు నగర నడిబొడ్డున ఉన్నటువంటి సండే మార్కెట్ ప్రాంతంలో చిన్నపాటి వర్షం పడిన ఈ ప్రాంతమంతా జలమయమయ్యే పరిస్థితి ఉందన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులందరూ కలిసి ఇక్కడున్నటువంటి సమస్యను మంత్రిగారి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. స్వయంగా సండే మార్కెట్ ప్రాంతానికి మంత్రిగారు వచ్చి పరిశీలన చేసి మరుసటి రోజె ఈ ప్రాంతంలో పనులను ప్రారంభించారంటే అర్థం చేసుకోవచ్చు మంత్రి నారాయణ ఏ విధంగా పనిచేస్తున్నారో అని అన్నారు. ఏ పనైనా ముఖ్యమంత్రి స్థాయి వరకు తీసుకెళ్లి మాట్లాడి వెనువెంటనే పనులు చేయించగలిగే వ్యక్తి మంత్రి నారాయణ ని అన్నారు. అదేవిధంగా పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు కూడా తన వంతు నెల్లూరు నగరానికి అన్నిరకాలుగా సహకారాలు అందిస్తున్నానన్నారు.వీరిద్దరి మంచి కలయికతో నెల్లూరు నగరం అభివృద్ధి పదంలోకి దూసుకు పోతుందన్నారు. ఈ కార్యక్ర మంలో కో క్లస్టర్ డాక్టర్ పోకల రవి, 45వ డివిజన్ ప్రెసిడెంట్ సుజన్, తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధికార ప్రతినిధి శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దార్ల వెంకటేశ్వర్లు, క్లస్టర్ అజయ్, 45 వ డివిజన్ జనరల్ సెక్రటరీ కృష్ణారావు, కోఆర్డినేటర్ ఉదయభాస్కర్, యూనిట్ ఇంచార్జ్ లత, బూత్ కన్వీనర్ మాధవి, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల్లో వసతులు మెరుగుపరుస్తాం

విశాలాంధ్ర-ముత్తుకూరు: పాపిరెడ్డి పాలెం అంగనవాడి స్కూల్ ల్లో వసతులు మెరుగుపరుస్తామని జనసేన సర్వేపల్లి నియోజకవర్గం సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు తెలిపారు. నాడు నేడు పనులలో భాగంగా ఆ స్కూల్ భవనాన్ని నిర్మించాలని చుట్టూ గ్రావెల్ లేకపోవడం వల్ల వర్షాలు వస్తే నీళ్లు నిండిపోయి పిల్లలు తిరిగే దానికి కూడా ఇబ్బంది పడే పరిస్థితి ఉందన్నారు. అంగన్వాడి స్కూల్ కి సంబంధించి ఆట స్థలం కూడా కొంతమేర వదిలేసి ఉందనేటువంటి విషయాన్ని మా దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు.ఈ రెండు విషయాలు కూడా స్థానిక శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ఆ స్కూలుకి చుట్టూ లోపల భాగంలో గ్రావెల్ లెవలింగ్ చేసి పిల్లలకి ఆట స్థలాన్ని సర్వే చేపించి ఎంతవరకు స్కూల్ పరిధి ఉందో దానిని యధావిధిగా ఆట స్థలానికి కేటా ఇచ్చే విధంగా చర్యలు చేపట్టే దానికి మా వంతు మేము కృషి చేస్తామనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ వాణి భవాని, పల్లం రాజేష్, పర్వత సుబ్రహ్మణ్యం, సందూరి శ్రీహరి, ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం,అక్బర్ పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి పెద్దపీట

విశాలాంధ్ర-ముత్తుకూరు :రాష్ట్రం లోని కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపేట వేస్తోందని రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ సన్నారెడ్డి కల్పనా రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని డమ్మాయిపాలెం లో రైతన్న మీకోసం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం చేస్తుందన్నారు. నియోజకవర్గంలో రైతులకు అవసం˘మైనటువంటి వ్యవసాయ పరికరాలను, రైతు సహాయ కేంద్రాల ద్వారా అందజేస్తున్నారు అన్నారు. అలాగే గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు ఏడాదికి 20 వేల రూపాయలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం ఫోటో ఈ ప్రభుత్వమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పంటపాలెం సాగునీటి సంఘం అధ్యక్షులు పడాల నర్సారెడ్డి, నాయకులు దువ్వూరు వెంకట కృష్ణారెడ్డి, సన్నారెడ్డి సుధాకర్ రెడ్డి,తానేటి చిన్న, ఉప్పు రామచంద్ర య్య, ఇంగిలాల కోటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి కల్పన, వ్యవసాయ సహాయ ఎకులు కరీం, వెటర్నరీ అసిస్టెంట్ ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

సర్వేపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమావేశం

విశాలాంధ్ర -మనుబోలు: సర్వేపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమావేశం గురువారం మనుబోలు పద్మవతి కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీ సుధా రామకృష్ణన్ మేడం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు జిల్లా రాష్ట్ర పదవుల అప్లికేషన్లను స్వీకరించారు. దేశ కాంగ్రెస్ పార్టీ సంకట్ సృజన్ అభియాన్ కార్యక్రమమును ఎఐసిసి చేపట్టిందని ఇందులో భాగంగా నాయకులు ఇచ్చిన అప్లికేషన్లను ఢిల్లీకి పంపడం జరుగుతుందని, అక్కడ ఎవరికి అయితే ఎక్కువ మద్దతు ఉంటుందో వారికి పదవులు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. బళ్లా హరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. అంతేకాకుండా రాహుల్ గాంధీ చేపట్టిన ఈ ఉద్యమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు నాయకులు కార్యకర్తలు ముందుకు సాగాలని కోరారు. ఈకార్యక్రమం లో మాజీ ఎంపీ చింతమోహన్,తిరుపతి జిల్లా ఇంచార్జి బాలగురవబాబు, అజర్ వర్, మదన్ మోహన్, పాల్ విజయ్ కుమార్, సర్వేపల్లి నియోజకవర్గం ఇంచార్జి బల్ల హరి, %ఖఖజ% తిరుపతి ప్రసిడెంట్ కృపానంద్, వెంకటాచలం మండల అధ్యక్షులు నక్కశివ, పాల్గొన్నారు.

ఆర్కేడిమ్ బాప్టిస్ట్ చర్చి నందు ప్రీ క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్ :క్రిస్మస్ కు ముందుగా నెల్లూరు వెంకటేశ్వరపురం జనార్ధనరెడ్డి కాలనీలో ఉన్న ఆర్కేడిమ్ బాప్టిస్ట్ చర్చి నందు ప్రీ - క్రిస్మస్ కార్యక్రమం జరిగింది. నెల్లూరు బాప్టిస్ట్ మినిస్ట్రీస్ అధినేత సంఘకాపరి రెవ డా రాజశేఖర్ దాసరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానికి సంఘ గాయక బృందం క్రిస్మస్ గీతాలను ఆలపించారు, సంఘకాపరి రాజశేఖర్ దాసరి వాక్యపరిచర్య చేస్తూ దేవుని ప్రేమకు, త్యాగానికి నిజ రూపమే క్రిస్మస్ " అని బోదించారు. అనంతరం సంఘాస్థులతో కలసి క్రిస్మస్ కేక్ కట్ చేసి ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసి స్వీట్స్ పంచిపెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు చంద్రలీలమ్మ, పాస్టరమ్మ రెవ ప్రమీలశేఖర్ దాసరి, సుఖపల్లి జోసెఫ్, తదితరులు పాల్గొన్నారు.

రేపు చెన్నూరులో చెరువులకు వేలం పాట

విశాలాంధ్ర - దగదర్తి : మండలంలోని చెన్నూరు గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ఐదు చెరువులకు 1435 ఫసలీకి కాలమునకు చేపలు వేసి, పెంచి పోషించి పట్టుకొను హక్కును కల్పించుటకు బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు. కాకమ్మ చెరువు, కాండ్లవాగు చెరువు, ఊర చెరువు, రెడ్డిగుంట చెరువు, చింతగుంట చెరువులకు సంబంధించి 29న ఉదయం 11 గంటలకు చెన్నూరు గ్రామ సచివాలయం వద్ద బహిరంగ వేలం నిర్వహించబడునని, వేలం పాటలో పాల్గొన దలచిన వారు రూ.5వేలు దరావత్తు చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని, వేలం పాట షరతులు, ఇతర సమాచారం కొరకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన తెలియజేశారు.

చేపల పెంపకంలో మెళకువలు పాటించాలి

విశాలాంధ్ర-ముత్తుకూరు: చేపలు సాగు చేసే రైతులు తప్పనిసరిగా మెలుకువలు పాటిం చాలని మత్స్య కళాశాల, కృషి విజ్ఞాన కేంద్రం ప్రొఫెసర్లు సాదు హరి, ప్రసాద్ లు తెలిపారు. గురువారం స్థానిక మత్స్య కళాశాలలో నేషనల్ ఫిషరీస్ డెవలప్మెంట్ బోర్డ్ ఆర్థిక సహకారంతో చేపలు సాగు చేసే రైతులకు శిక్షణ తరగతులు రెండవ రోజు జరిగాయి. ఈ సందర్భంగా ప్రొఫెసర్లు మాట్లాడుతూ చెరువు ఏర్పాటు చేసుకునే క్రమంలో మెళుకువలు పాటించాల్సిన అవసరం ఉందన్నారు. చెరువు ఏర్పాటు చేసే క్రమంలో భూగర్భంలో నీరు ఏ విధంగా ఉంది, అది చేపల పెంప కానికి అనువుగా ఉందా లేదా, నేల స్వభావం వంటి అంశాలను ప్రధానంగా రైతులు పాటించాల్సి ఉంటుందన్నారు. అలాగే రైతులు చేపల చెరువులలో వేసే చేపలు మూడు రకాలు వేసుకోవడం వల్ల రైతుకు లాభసాటిగా ఉంటుందన్నారు. గండి రకం చేపలు చెరువు పై భాగంలో సంచరిస్తూ ఉంటాయన్నారు. చిరు మద్ది భాగంలో బొచ్చి చేపలు, నేలకు అడుగు ఎత్తులో బంగారు తీగ, గడ్డి చేపలు సంచరించడం ఆనవాయితీగా ఉంటుందన్నారు. అందువల్ల రైతులు తప్పనిసరిగా మూడు రకాలు వేసుకోవడం వల్ల తాము వేసిన నేతలు వృధా కావని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్య కళాశాల అసోసియేట్ డీన్ ధన్ పాల్ పాల్గొన్నారు.

కృష్ణపట్నం విద్యార్థిని సత్కరించిన అదాని ఫౌండేషన్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అమరావతిలోని శాసనసభ ప్రాంగణంలోని మాక్ డ్రిల్ అసెంబ్లీ వద్ద సర్వేపల్లి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన తొమ్మిదవ తరగతి కారిపాక పూజితను కృష్ణపట్నం ఉన్నత పాఠశాల, అదానీ ఫౌండేషన్ ఉతాన్ ఎడ్యుకేటర్స్ ప్రధానోపా ధ్యాయులు ఉపాధ్యాయులు బుధవారం సత్కరించారు. సర్వేపల్లి నియోజకవర్గంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల నుంచి ఏకైక విద్యార్థి కె. పూజిత. వెనుకబడిన తరగతి సంక్షేమ మంత్రిగా మాక్ అసెంబ్లీలో ఆ విద్యార్థి ప్రసంగించారు.మాక్ అసెంబ్లీ సెషన్లో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 175 మంది విద్యార్థులు పాల్గొన్నారు, ఇక్కడ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, హెచ్ఆర్డి ఐటి మంత్రి నారా లోకేష్ ఇతరులు విద్యార్థులు ఎంఎల్ఎలు, మంత్రులు స్పీకర్ పాత్రలను పోషించారు.ప్రధానోపాధ్యాయురాలు పి. సరళ అదానీ ఫౌండేషన్ ఉతాన్ ఎడ్యుకేటర్స్ ఆమెను ప్రసంగాన్ని సిద్ధం చేసి, సర్వేపల్లి నియోజక వర్గానికి ప్రాతినిధ్యం వహించడానికి వీలుగా వేదిక భయాన్ని తొలగించారు. విద్యార్థులను అభినందిస్తూ, అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జగదీష్ పటేల్ రాజ్యాంగం పట్ల గౌరవాన్ని పెంపొందించడానికి విద్యార్థులకు సహాయం చేస్తారు.ఈ కా ర్యక్రమం విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు, పౌర నైపుణ్యాలను పెంపొందిస్తుందన్నారు.

శ్రీ కోదండరామస్వామి ధ్వజస్తంభం ప్రతిష్ట మహోత్సవంలో బుర్రా

విశాలాంధ్ర-లింగసముద్రం: లింగసముద్రం మండలం తిమ్మారెడ్డి పాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని శింగరపాలెం గ్రామంలో జరిగే శ్రీ కోదండరామస్వామి ధ్వజస్తంభం ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో వైస్సార్సీపీ ఇంచార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో మండల ఎంపీపీ పెన్నా కిష్టయ్య, మండల పార్టీ అధ్యక్షులు నోటి వెంకటేశ్వరరెడ్డి,గణేశం గంగిరెడ్డి, డబ్బుగొట్టు కాలేష్,నాగభూషన్ మహేంద్ర, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పిల్లల్లో మానవతా విలువలు పెంచాలి: ఇంటూరి

విశాలాంధ్ర- లింగసముద్రం :పిల్లలకు చిన్నప్పటినుంచి మానవతా విలువలు నేర్పిందుకు తల్లిదండ్రులు ప్రయత్నించాలని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుసూచించారు. తిమ్మారెడ్డిపాలెంలోని ఏపీ మోడల్ స్కూళ్లలో, బాలికల హాస్టల్ భవనాలను ఆధునికరించగా, ఎమ్మెల్యే నాగేశ్వరరావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల చాగంటి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో, విద్యార్థులకు మానవతా విలువల పట్ల అవగాహన పెంచేందుకు కార్యక్రమం జరిగిందని గుర్తు చేశారు. విద్యార్థులను అన్ని విధాలుగా తీర్చిదిద్దేలా, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన మధ్యాహ్న భోజనం, డొక్కా సీతమ్మ పేరుతో ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించడం వెనుక లోకేష్ కృషి ఎంతో ఉందన్నారు. గత ప్రభుత్వాల మాదిరిగా కాకుండా, విద్యార్థులు పాఠశాలల్లో చేరిన రోజే బ్యాగులు, పుస్తకాలు అందించారని తెలిపారు. రాష్ట్ర విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తెచ్చి, మిగిలిన రాష్ట్రాలకు ఆదర్శంగా నిలబెట్టిన ఘనత లోకేష్దని ఎమ్మెల్యే పేర్కొన్నారు. విద్యార్థులంతా చాలా చక్కగా మాక్ అసెంబ్లీ నిర్వహించారని, కందుకూరు నియోజకవర్గం నుంచి కూడా ఇద్దరు విద్యార్థులు హాజరయ్యారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. ప్రభుత్వ బాలికల హాస్టల్స్ లో చదివే విద్యార్థులకు రక్షణ విషయంలో అప్రమత్తంగా ఉండాలని, హాస్టల్స్ పరిసర ప్రాంతాలపై నిఘా పెట్టాలని అన్ని మండలాల పోలీసు అధికారులకు ఎమ్మెల్యే సూచించారు.తిమ్మారెడ్డిపాలెం మోడల్ స్కూల్ నందు సరస్వతి విగ్రహానికి కొబ్బరికాయ కొట్టి పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే తిమ్మారెడ్డిపాలెం గ్రామంలో రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించి అక్కడి స్టాక్ బోర్డును పరిశీలించారు. యూరియా నిల్వలు ఎంత మేరకు ఉన్నాయో, రైతులకు సరఫరా ఎలా జరుగుతోందో అధికారులను అడిగి వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ కమిషనర్ డి. వెంకటసుబ్బయ్య, జిసిడిఓ మమత,మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ తహసిల్దార్ కోటేశ్వరరావు, ఎంపీడీవో కట్టా శ్రీనివాసులు,ఎంఈఓలు మాల్యాద్రి, శివకుమార్ మండల పార్టీ అధ్యక్షులు పూరిమెట్ల గురునాథం మోడల్ స్కూల్ చైర్మన్ ఉప్పుటూరి మాధవ,తిమ్మారెడ్డి పాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు కేశంరెడ్డి మాల్యాద్రి,తెలుగుదేశం పార్టీ నాయకులు బ్రహ్మయ్య,నీలం బ్రహ్మారెడ్డి, నాగిరెడ్డి,అడపా రంగయ్య, గాలంకి ప్రసాద్, జంపాల శివ, బోయిళ్ళ కొండనాయుడు, సోంపల్లి మనోహర్,కొణిదెల శీను మరియు మండలంలోని అనుబంధ సంఘాల అధ్యక్షులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తడకలూరులో రైతన్నా మీకోసం

విశాలాంధ్ర-దగదర్తి : మండలంలోని తడకలూరు గ్రామంలో బుధవారం అన్నదాత సుఖీభవ రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి గారి ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామ టీడీపీ నాయకుడు, మండల టీడీపీ క్లస్టర్ ఇంచార్జి జలదంకి శ్రీహరి నాయుడు ఆధ్వర్యంలో జరిగింది. వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి ఇంటింటికీ వెళ్లి రైతు కుటుంబాలను కలుసుకుని వారి సమస్యలు, అవసరాలు, సూచనలు తెలుసుకున్నారు. రైతులకు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయ సంబంధిత సేవలు, సబ్సిడీలు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు అల్లం హనుమంతరావు, వ్యవసాయ, వెటర్నరీ అధికారులు, సచివాలయ సిబ్బంది, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సముద్ర తీరంలో గుర్తు తెలియని శవం

విశాలాంధ్ర-ముత్తుకూరు: కృష్ణపట్నం సముద్ర తీరంలో గురువారం ఉదయం గుర్తు తెలియని మృతదేహం కొట్టుకు వచ్చినట్టు కృష్ణపట్నం పోర్ట్ పోలీస్ స్టేషన్ పోలీసులు తెలిపారు. ఈ వ్యక్తి చనిపోయి సుమారు నాలుగు రోజులు అయి ఉండవచ్చని, ఒంటిపై ఎలాంటి దుస్తులు లేవని, సముద్రంలో మృతదేహం కొట్టుకు రావడం వల్ల సముద్రంలోని చేపలు కొంతమేర మృతదేహాన్ని తిని ఉండవచ్చని, లేదా అలవా తాకిడి వల్ల రోజులు గడిచినందున పైన చర్మం కొంట ఊడి ఉండొచ్చని పోలీసులు తెలిపారు. ఈ వ్యక్తి వయసు సుమారు 40 సంవత్సరాలు ఉండవచ్చని వారు తెలిపారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం నెల్లూరులోని ప్రభుత్వ హాస్పిటల్ తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై శ్రీనివాసరెడ్డి తెలిపారు.

శ్రీకరేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్‌గా

మన్యం నీలిమ ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర -తోటపల్లి గూడూరు : తాడేపల్లి గూడూరు మండలంలోని తోటపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నూతన చైర్మన్గా శ్రీమతి మన్నెం నీలిమ గురువారం ఉదయం 9:30 కు ప్రమాణస్వీకారం చేశారు. ఆలయ ఈవో ఆమె చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా శ్రీమతి నీలిమ మాట్లాడుతూ భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ప్రకటించారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని తెలిపారు.టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర,మన్నెం దంపతులను అభినందించి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొనతం రఘుబాబు పాల్గొన్నారు. ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ అధికారులు,స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

వృత్తి విద్యలో రాణిస్తే బంగారు భవిష్యత్తు

విశాలాంధ్ర-కందుకూరు: వృత్తి విద్య శిక్షణలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్లో 10వ తరగతి మరియు 9 వ తరగతి చదువుతున్న విద్యార్థులు స్థానిక గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించారు గురువారం స్థానిక పాలిటెక్నిక్ కళాశాలో సాంకేతిక విద్య పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందీ ఈ కార్యక్రమాన్ని వృత్తి విద్య ఉపాధ్యాయుడు ప్రతాప్ రెడ్డి ప్రసాద్ పాలిటెక్నిక్ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ షేక్. రియాజుద్దిన్ మాట్లాడుతూ సాంకే తిక విద్య సమాజానికీ ఉపాధి అవకాశాలు పెంచడం, ఆర్థికాభివృద్ధి సాధించడం, అనేక సమస్యలు పరిష్కారాలు కనుగోనటం వంటి అనేక రకాలుగా ఉపయోగపడు తుంది అని విద్యార్థులకు వివరించారు. విద్యతో పాటు వృత్తి విద్యలో కూడా రాణించాలని విద్యార్థులకు తెలిపారు. నేడు అన్ని రంగాలలో సాంకేతిక విజ్ఞానం ఉండాలి అని అన్నారు. వృత్తి విద్య ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేశారు. ఇందులో ఇంచార్జి హెడ్ మాస్టర్ మాధవ రెడ్డి స్టాఫ్ సెక్రటరీ చిత్తరీ వెంకటే శ్వలు రాంబాబు సుధాకర్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.